నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 24, నవంబర్ 2023 పేజీలు: 04

# నేడు తొర్రూర్‌కు ప్రియాంక గాంధీ

## ఐలమ్మ సభా ప్రాంగణంలో విజయభేరి

- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయభేరి
- పాలకుర్తి నలుమూలల నుండి లక్ష మందితో సభ
- కుటుంబ పాలన స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డాయి..
- నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- వేలాదిగా తరలిరండి..: ఝాన్సీ రెడ్డి పిలుపు

వివరాలు 02లో..



# అచ్చంపేటలో కారు స్పీడ్‌కు ప్రతిపక్షాలు గల్లంతు

## కాంగ్రెస్ అంటేనే రౌడీయిజానికి కేరాఫ్ అంటూ విమర్శలు

- ప్రజలు ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించండి..
- లింగాలలో మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు
- గ్రామాల్లో గువ్వలకు అశేష ప్రజాదరణ



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ నవంబర్ 23:

**అచ్చంపేట ఎన్నికలు** సమీపిస్తున్న కొద్ది అచ్చంపేటలో కారు స్పీడ్‌కు ప్రతి పక్షాలు గల్లంతు అవుతున్నాయి అచ్చంపేట తాజా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు అన్నారు. నియోజకవర్గంలోని లింగాల మండల పరిధిలో కోమటికుంట, జీలుగు పల్లి, దత్తారం, జీలుగు పల్లి తండా, శాయం పేట, కేసీ తండా గ్రామాలలో ఎన్ని కల ప్రచారంలో జోరుగా అచ్చంపేట తాజా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు మిగతా 2లో..

# అచ్చంపేటలో నేను గెలిస్తే.. మీరు గెలిచినట్లే..

## - ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా.. - కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణకు గ్రామాల్లో బ్రహ్మరథం..



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్ నవంబర్ 23:

**అచ్చంపేట** నియోజకవర్గంలో నేను గెలిస్తే నా ప్రజానీకం, మీరు గెలిచినట్లేనని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట మండల పరిధిలోని బొమ్మనపల్లి, ఐనోల్, దుబ్బ తండా, కోర్ర తండా, బ్రాహ్మణపల్లి, చందాపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గల్లీ గల్లీ, వాడ వాడ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే అభ్యర్థికి ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ ప్రచారంలో పాలు పంచుకుంటున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.. మీరందరూ ఆశీర్వదించి హస్తము గుర్తుకు ఓటు వేస్తే నేను గెలిస్తే, మీరు గెలిసినట్లేని అన్నారు. మన ఇంట్లో బిడ్డ గెలిచినట్టు, అడవి మనదే, అచ్చంపేట మిగతా 2లో..

నేటి ఫోకస్ న్యూస్

శుక్రవారం 24, నవంబర్, 2023

# నేడు తొర్రూర్‌కు ప్రియాంక గాంధీ





తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 23:

పట్టణ కేంద్రంలోని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కొరకు కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ నేడు తొర్రూర్ పట్టణ కేంద్రానికి మహబూబాబా ద్ రోడ్ ఆర్య భట్ట స్కూల్ ఎదురుగా చాకలి ఐలమ్మ సభ ప్రాంగణం విజయ భేరి సభకు రానున్నారు.ఎన్నికలకు ఇంకా పెద్దగా సమయం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. అందులో భాగంగా ప్రియాంక నేడు పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణ కేంద్రంలో పర్యటించి అనంతరం భారీ బహిరంగ సభ లో ఆమె ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటిం చిన ఆరు గ్యారంటీలతో పాటు మ్యానిఫేస్టోను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చ్టేస్తున్నా రు. కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి రావాలన్న కసితో అందరూ ఈసారి కలసికట్టుగా పనిచేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు,ప్రజలు లక్ష మందితో సభకు వచ్చి విజయవంతం చేయాలని హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి విజ్ఞప్తి చెయ్యడం జరిగింది.. విజయభేరి సభ ప్రాంగణం ఏర్పాట్లు అన్ని పూర్తి అయ్యాయి.





## అచ్చంపేటలో కారు స్పీడ్‌కు

# ప్రతిపక్షాలు గల్లంతు

(మొదటిపేజీ తరువాయి..)

నిర్వహించడం జరిగింది. ప్రచారంలో ఆయా గ్రామాల్లో పాల్గొన్న గువ్వల బాలరాజు ప్రజలు బ్రహ్మరథం పలుకుతూ పోలో వర్షం కురిపిస్తున్నారు. ఎక్కడ చూసినా ప్రజాదారణ రోజురోజుకు ఎక్కువవుతుంది. యువ నాయకుడు గువ్వల బాలరాజు మేమంతా ఏకమైన నడుస్తామని ఎన్నికల ప్రచారంలో ముందుంటున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి గువ్వల ప్రసంగిస్తూ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం అచ్చంపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో



సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి దరిచేరాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రౌడీయిజానికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుందని దాటుగా విమర్శించారు. గత 60 ఏళ్ల పాలాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఎడారిగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఓట్లు ఎలా అడుగుతుందని విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని గువ్వల బాలరాజు ఓటరు మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాకం తిరుపతయ్య, కేటీ తిరుపతయ్య, జయంతి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆనంద్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రవిశంకర్, సర్పంచులు జంగమ్మ, బచ్చన్న, లక్ష్మణ్ నాయక్, మల్లేష్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, వందలాదిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

# అచ్చంపేటలో నేను గెలిస్తే మీరు గెలిచినట్లే..

(మొదటిపేజీ తరువాయి..)

మనదేనన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి. స్థానిక నాయకుడి అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి గువ్వల బాలరాజు కొట్టడం, తిట్టడం, బెదిరించడం తప్ప అభివృద్ధి చెసింది శూన్యం అన్నారు. వలసవాదికి స్థానికునికి మధ్య అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపెడతానన్నారు. నేను మాయ మాటలు చెప్పి భయభ్రాంతులకు గురి చేసే వలస వాది బాలరాజు కాను, అంతకుమించి ఎవర్ని ఇబ్బందులు పెట్టే వ్యక్తిని కాదన్నారు. నేను మీలో ఒక్కడిని ముఖ్యంగా మీ అచ్చంపేట వాసినన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీములకు భరోసా..

కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే, ఇచ్చినా హామీలు తప్పకుండా నెరవేర్చుతుంది అన్నారు. మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి, అంటూ ఈ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల కోసం ఎప్పుడెప్పుడ అని ఎదురుచూస్తున్నారు. పేదల ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు, రూ.2లక్షల రుణమాఫీ, గ్యాస్ సీలిండర్ రూ. 500/ఇస్తుంది. ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం, వృద్ధాప్య పింఛన్ రూ.4000 కుటుంబంలో ఇద్దరికీ వర్తిస్తుంది, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా, అమరవీరుల కుటుంబాలకు గౌరవ పెన్షన్, రూ.4 వేల నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు ఫ్రీ స్కూటీల పంపిణీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి గ్రామ సమీప దగ్గర హై లెవెల్ బ్రిడ్జ్ ఏర్పాటు, మార్లపాట్ తండాకు ఆర్ %ద% ఆర్ ప్యాకేజి, చంద్రసాగర్ కె.ఎల్.ఐ. ద్వారా నీటిని కేటాయించి అచ్చంపేట మండలం మొత్తానికి సాగు నీరు అందించడం, సిద్ధాపూర్ మండలం ఏర్పాటు, ఇంజనీరింగ్, డిప్లమా, యం.బి.ఎ. నర్సింగ్ కాలేజీలు మరియు పి.జి. కళాశాల ఏర్పాటు, మహిళ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాల, గిజిజన మహిళ జూనియర్ రెసిడెన్సియల్ కళాశాల, స్వంత భవనాలు లేకుండా అద్దె భవనాలతో నడుస్తున్న గురుకుల పాఠశాలల స్వంత భవనాల నిర్మాణంలు తదితర వంటి ప్రజల్లోకి తీసుకొచ్చి అచ్చంపేట నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కొరకే నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. వంశన్న, జై జై వంశన్న అంటూ ప్రజలు ఎన్నికల ప్రచారంలో జోరు పెంచుతూ ముందుకు సాగారు. హస్తం గుర్తుకే మన ఓటు వేసి కృష్ణుడు ఈనెల నవంబర్ 30, తేదీన మన బిడ్డ వంశీకృష్ణ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు ముక్తకంఠంతో ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు వందలాదిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.













## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు

# ప్రభుత్వ సొమ్ము దోచుకున్నారు

- బీఆర్ఎస్ పార్టీ యువ శ్రీకాంత్ భీమా విస్తృత ప్రచారం
- మహిళలు, యువకుల ఆటపాటలతో ఘన స్వాగతం
- కొండనాగుల గ్రామంలో ఎన్నికల ప్రచారం
- డాక్టర్ గువ్వల బాలరాజు హ్యాట్రిక్ విజయంతో గెలిపింకావాలి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ నవంబర్ 23:**

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ సొమ్ము దోచుకున్నారనీ అచ్చంపేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ భీమా విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ భీమా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు అని చెబుతూ పేదలకు నయా పైసా ఇవ్వకుండా వారి ఖాతాలోకి మళ్లించారని విమర్శించారు. నేటి తెలంగాణ ప్రభుత్వంలో ఇళ్లు కట్టుకునే వారికి రూ. 3 లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, నేడు దేశంలోనే ముందంజలో ఉందని వివరించారు. ప్రచారానికి ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారు. ఎన్నికల్లో ఓటు కారు గుర్తుకు వేస్తామంటూ ప్రజలు ముందుకు వస్తూ అభయనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణ నరసింహారావు, డిప్యూటీ సర్పంచ్ యూసుఫ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సుదర్శన్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ చంద్రమోహన్ యాదవ్, రామస్వామి గౌడ్, బిచ్చన్న, కస్తూరి నరసింహ, చింత చందు, రేవల్లి జగదీష్, రేవల్లి సిపాయి, ఉడతనూరు సునీల్, జిబిఆర్ మొహమ్మద్ యువసేన సుల్తాన్, మైనారిటీ నాయకులు ,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



---

# లింగాలలో బిజెపి విస్తృత ప్రచారం

- గ్రామాలలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి ఘన స్వాగతం
- కమలం గుర్తుకు ఓటు వేసి సతీష్ మాదిగను గెలిపించండి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి పోకస్ న్యూస్- చారగొండ వెంకటేష్ నవంబర్ 23:**

లింగాల మండల పరిధిలోని బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ మాదిగ పద్మన్నపల్లి , చెన్నంపల్లి శ్రీరంగాపూర్ , అప్పాయి పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విస్తృత ప్రచారం చేపట్టడం జరిగింది. గురువారం పద్మన్నపల్లి గ్రామంలో బిజెపి అభ్యర్థి సతీష్ మాదిగ ప్రజలను ఉద్దేశించి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.... అచ్చంపేట నియోజకవర్గంనికీ వేరే జిల్లా నుండి వచ్చి ఇక్కడి ప్రజలపై దాడులు చేస్తున్న తాజా మాజీ ఎమ్మెల్యే బాలరాజు గుండాయిజానికి బీఆర్ఎస్ పార్టీ కి చెందిన 30 మంది బిజెపిలో చేరడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరోనా కష్టకాలంలో దేశాన్ని రక్షించిన ప్రధాని నరేంద్ర మోడీ సమర్థ పాలనను ప్రజలు గుర్తించుకోవాలన్నారు. అదేవిధంగా కరోనా నుండి దేశవ్యాప్తంగా పేద ప్రజలకు ఉచిత రేషన్ , రైతులకు ప్రతి సంవత్సరం కిసాన్ సమ్మాన్ నిధి రూ.6000 ఎరువులపై ప్రతి ఎకరాకు రూ. 18500 సబ్సిడీ , ఆయుష్మాన్ భారత్ రూ.5 లక్షల ఉచిత వైద్యం, గ్రామాల్లో సిసి రోడ్లు ,వీధి దీపాలు, పల్లె పకృతి వనాలు, రైతు వేదికలు, గ్రామపంచాయతీలకు నూతన భవనాలు ,గ్రామపంచాయతీకి ట్రాక్టర్ ,చెత్త సేకరణ, అంగన్వాడీలో గర్భిణీలకు పౌష్టికాహారం వంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా అభివృద్ధి చెందాయి అన్నారు. నియోజకవర్గంలో 66 గ్రామాలకు రోడ్డును నిర్మించామని, ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారంలో లేకపోయినా చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఒక్కసారి అచ్చంపేట నియోజకవర్గంలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటరు మహాశయులను కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సలేశ్వరం ముదిరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు విష్ణు చారి, మండల ఇన్చార్జి బల్మూరు జానకి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గువ్వని నవీన్ కుమార్ లతో పాటు పార్టీ కార్యకర్తలు, యువకులు, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.



# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బెల్టు షాపులపై దాడులు

- ముగ్గురిపై కేసు నమోదు
- భారీగా మద్యం పట్టివేత
- అచ్చంపేట ఎక్సైజ్ కృష్ణయ్య వెల్లడి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి పోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్ నవంబర్ 23:**

అచ్చంపేట మండల పరిధిలోని ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమంగా తరలిస్తున్న మద్యం, నాటు సారా, బెల్లం, పట్టికలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి దాడులు నిర్వహిస్తూన్నారు. మండల పరిధిలోని గురువారం జినుకుంట గ్రామంలో 42 లీటర్ల మద్యం బాటిల్స్, 31.2 లీటర్ల బీర్లను ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టు షాపులపై దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగిందని శ్రీ కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సైలు బాలరాజు, సతీష్ కుమార్, సిబ్బంది ఆంజనేయులు, ఉష, జ్యోతి, నవీన్, బాలయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

- ఎన్నికల నిర్వహణ పక్కగా నిర్వహించాలి
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్ కుమార్





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ నవంబర్ 23:**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. గురువారం అచ్చంపేట పట్టణంలో జేయంజే పాఠశాలలో నియోజకవర్గానికి సంబంధించిన 274 పోలింగ్ కేంద్రాల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల స్ట్రాంగ్ రూమ్లో నిర్వహిస్తున్న ఈవీఎం ల కమీషనింగ్ ప్రక్రియను కలెక్టర్ ఉదయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాలెట్ యూనిట్ పై బ్యాలెట్ షీట్ను సిద్ధం చేయడానికి సీరియల్ నంబర్లు, అభ్యర్థుల పేర్లు మరియు వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించాలని, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరుపై పరిశీలించి, వారికి పూర్తిస్థాయి నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. ఈవీఎంల పనితీరు, బ్యాలెట్ మిషన్ ద్వారా ఓటింగ్ చేసే ఏ విధంగా ఓటింగ్ చూపిస్తుందో వీవీ ప్యాట్ ద్వారా వారికి చూయించాలన్నారు. రెండో విడత రాండ్మైజేషన్ ద్వారా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల నెంబర్లను ఆయా కంట్రోల్ యూనిట్ల్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ యంత్రాలని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల నిర్వహణ తదితర అంశాల నిర్వహణపై ఆర్వో గోపిరామ్ ను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెంచుపెంటలో ఏర్పాటు చేసిన అవసరమైన వసతులు కల్పించాలని, ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపి రామ్ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నారైల మద్దతు బీఆర్ఎస్కే

## ఎన్నారై, బీఆర్ఎస్ యూఎస్ఏ చైర్మన్ మహేష్ తన్నీరు



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 23:**

ఎన్నారైల మద్దతు బిఆర్ఎస్ కే ఉంటుందని ఎన్నారై,బీఆర్ఎస్ యూఎస్ఏ చైర్మన్ మహేష్ తన్నీరు పేర్కొన్నారు.పాలకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మద్దతుగా పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎన్నారైలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ తన్నీరు మాట్లాడుతూ..దయాకర్ రావు నాయకత్వంలో పాలకుర్తి రూపు రేఖలు మారాయని తెలిపారు. తొర్రూర్ ప్రాంతం మున్సిపాలిటీగా,రెవెన్యూ పట్టణంగా రూపాంతరం చెందిందని,ఈ ప్రాంతం పై ఎలాంటి అవగాహన లేని నాయకులు ఓట్ల కోసం డ్రామాలు ఆడుతున్నారని, మచ్చలేని దయన్న పై బురద చల్లుతున్నారన్నారు. పాలకుర్తి లో ఓడిపోతే ఇక్కడి ప్రజలను వదిలి అమెరికాకు ఫ్లైట్ ఎక్కుతారని, కానీ దయన్న ప్రజల వెన్నంటే ఉంటాడని గుర్తు చేశారు.దయన్న రాజకీయ అనుభవం అంత వయసు లేని యువతి స్థాయి మరిచి విమర్శలు చేయడం సిగ్గుచేటన్నా రు. దయన్న 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి ఆరోపణలు,కబ్జాలు లేవన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి ప్రజా నేత దయన్నను ఓడిస్తానని శపథం చేయడం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమన్నారు.దయాకర్ రావు పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉత్తమంగా పనిచేశాడు కాబట్టే కేంద్ర ప్రభుత్వం గుర్తించి అవార్డులతో గౌరవించిందన్నారు. కరోనా కష్టకాలంలో పాలకుర్తి ప్రజలను కాపాడుకున్నది దయన్న అని, ఆ సమయంలో కాంగ్రెస్ నేతలు ఎవరైనా కనిపించారా అని ప్రశ్నించారు.దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులపై ఎన్నారైలు సంతృప్తిగా ఉన్నారని, దయన్న ఎప్పుడూ అమెరికాకు వచ్చిన అక్కడ ఘన స్వాగతం లభిస్తుందన్నారు.అభివృద్ధి పై దశ దిశ లేని నాయకులకు ఓటు వేస్తే మోసపోతామన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి బూటకపు వాగ్దానాలు చేస్తూ మభ్యపెడుతున్న కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. దారితప్పి ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే పాలకుర్తి నియోజకవర్గం మళ్లీ 50 ఏండ్లు వెనక్కి పోతుందని హెచ్చరించారు. పాలకుర్తి ప్రజలు అనుభవించిన కష్టాలను,ప్రస్తుతం సాధించిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించి దయాకర్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్గా నిలిచిందని,అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. ఎన్నారైలంతా సీఎం కేసీఆర్, మంత్రి దయన్నకు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారైలు శ్రీనివాస్ జక్కిరెడ్డి, భాస్కర్ పిన్న,కిషోర్ లింగారెడ్డి, అభిషేక్, బిందులత, రమేష్ దేవా, బుచ్చిబాబు, అమృత్, గోపాల్ కృష్ణ కత్తి, ఫన్నీ కుమార్, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఈజిఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, రైతుబంధు సమితి చైర్మన్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు ధరావత్ రాజేష్ నాయక్,మాలోత్ కాలు నాయక్, నల్ల మాస ప్రమోద్,దొంగరి శంకర్, ఎర్ర సంపత్,కుర్ర శ్రీనివాస్, రాయిశెట్టి వెంకన్న, భూపతి కుమార్,టిక్కు నాయక్, విశ్వకాంత్,ఆశయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాలి

**- బీసీ సునామీ పార్టీ అభ్యర్థి చీకటి భూపాల్ గౌడ్**

**పాలకుర్తి (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 23:**

బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాలని బీసీ సునామీ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చీకటి భూపాల్ గౌడ్ అన్నారు.. గురువారం ఆయన మాట్లాడుతూ.. బీసీల ఐక్యతతో రాజ్యాధికారం చేపట్టే దిశగా బీసీల కోసం పార్టీని స్థాపించి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి తీసుకెళ్తానని అన్నారు బీసీలను అధికారం ప్రతిపక్ష పార్టీలు ఓటర్లు గాని చూస్తున్నారని వారిని రాజకీయంగా అరగదొక్కుతున్నారని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గం లో గౌడ, గొల్ల కురుమలు, పద్మశాలీలు అత్యధికంగా ఉన్నారని బీసీలు బీసీ నాయకులు కోసం మన రాజ్యాధికారం కోసం మన ఓట్లను మనమే వేసుకొని గెలిపించుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం లో రాష్ట్రంలో దేశంలో 52 శాతం మంది బీసీలు ఉన్నారని మన బీసీ ఓట్లను మన ఓట్ల ద్వారా తీసుకున్నట్లయితే మనమే రాజ్యాధికారం చేపట్టొచ్చని బీసీలకు తెలిపారు. రాష్ట్రంలో దేశంలో బీసీలు అత్యధికంగా ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకబడి అగ్రవ ర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా మారారని అన్నారు.ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తెలిపారు. ప్రధాన పార్టీలు బీసీలను ఓటర్లుగానే చూస్తున్నాయనే తప్ప వారికి జనాభా దామాషా ప్రకారం ఎంపీ ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం లేదన్నారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం నిరంతరం పోరాడుతానని అన్నారు..అగ్రవర్ణాల ఆధిపత్యం లో ఉన్న పార్టీలు బీసీలను అణగదొక్కుతున్నాయని దుయ్యబట్టారు.. బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. రాజకీయాల్లో, సమాజంలో మార్పు కోసం ఓబీసీలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంజాల యాకేందర్, అశోక్, జంపయ్య, లింగాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.